కథ

# ఒక అమ్మ కథ - అనన్య



టిఫిన్ బాక్స్‌లు తీసుకుని ఒక్కొక్కళ్ళూ ఆ గదిలోకి చేరారు. లంచ్ అవర్‌లో అందరూ అక్కడ కూర్చుని తినడం అలవాటు. సుందరి చాలా ఉత్సాహంగా ఏదో చెబుతోంది.

“మీ కందరికీ ఒక మంచి హాట్ న్యూస్. ఏవిటో ఊహించగలరా? నో, మీకెవరికీ సాధ్యం కాదు. మన బాస్ రఘునాథ్‌గారు పెళ్లి చేసుకుంటున్నారు. నిజంగానే, నేను మిమ్మల్ని ఫూల్స్ చేయడానికి చెప్పడం లేదు" అంది మెరిసిపోతున్న కళ్లతో ఆయాసపడుతూ. లంచ్ అవర్ ఎప్పుడు వస్తుందా అని ఎదురుచూసి, అందరి టిఫిన్ డబ్బాలు తెరిచి, ఎవరేం తెచ్చుకున్నారా అని చూసి, ఒట్టి చూడడంకాదు, రుచి చూసి, తిన దానికే బ్రతుకుతున్నట్లు వుండే సుందరి ఇవాళ తిండి సంగతే మరచిపోయి ఒక న్యూస్ చెప్పడానికి ఆత్రుతపడుతోందంటే అది నిజమైన 'సెన్సేషనల్ న్యూసే' అయివుంటుంది అనుకున్నారు అందరూ.

“వచ్చే ఆదివారం బాస్‌గారి పెళ్లి. మనకందరికీ విందు భోజనం"

“అమ్మయ్య. భోజనం సంగతి మరచిపోలేదు నువ్వు" అంది రమ.

“ఇట్లాంటి ఘోటక బ్రహ్మచారిని పెళ్లికి ఒప్పించిన ఆ వనితామణిని చూడాలని ఉంటే సకుటుంబ బంధుమిత్ర సపరివారంగా హోటల్ వైస్రాయికి దయ చేయ ప్రార్థన" ఇంకా చెబుతూనే వుంది సుందరి.

“ఇంతకీ పెళ్లి సుందరిదా, రఘుగారిదా? ఇంత చనువుగా సొంత పెళ్లికి పిలిచినట్లు అందరినీ పిలుస్తోంది. కొంపదీసి పెళ్లి కూతురు ఇదే కాదు కదా? హతోస్మి! ఇదే నిజమైతే మాత్రం, పాపం రఘుగారు ఇన్ని రోజులు హాయిగా వున్న ప్రాణానికి కోరి కష్టాలు కొని తెచ్చుకున్నట్టే" అంది రమ జయతో.

రమ మనసులోని భావాలు చదివినట్లు వెంటనే సుందరి “ మీరేం భయపడక్కరలేదు. ఆ పెళ్లి కూతురిని నేను కాను. నేను జస్ట్ బాస్‌గారి సెక్రెటరీని కనుక ఆయన తరపున మీ అందరినీ ఆహ్వానిస్తున్నారు. ఓ.కే?" అంది.

ఆరోజు ఆఫీసులో అందరూ ఇదే సంగతి మాట్లాడుకున్నారు. రఘుగారికి 35 – 40 మధ్యలో ఉంటుంది వయస్సు. ఆయన ఇన్ని రోజులు

ఎందుకు పెళ్లి చేసుకోలేదో ఎవరికీ తెలియదు. ఎప్పుడూ గంభీరంగా వుండే ఆయనని చూసి చాలా మంది భగ్నప్రేమికుడేమో అనుకున్నారు. ఆయన కుటుంబం సంగతి కూడా ఎవరికీ తెలియదు. మంచి ఆఫీసరుగా పేరుంది. కోపిష్టి మనిషి కాదు కాని ఎక్కువ నవ్వడం, అందరితో కలవడం తక్కువ. మనిషి బాగుండి, మంచి చదువు, ఉద్యోగం అన్నీ వున్న ఈయనకి ఇంత వరకూ ఎందుకు పెళ్లి అవలేదు అన్న విషయం ఆఫీసులో అందరూ తర్జన భర్జన చేసుకుని తర్వాత ఆ విషయమే మర్చిపోయారు.

ఆరోజు సాయంకాలం అందరికీ శుభలేఖలు అందాయి. రఘుగారే స్వయంగా అందరినీ ఆహ్వానించారు. వధువు పేరు మాలతి అని వుంది. కార్డు సింపుల్‌గా వుంది. రిజిస్టర్ పెళ్లి చేసుకుని హోటల్‌లో రిసెప్షన్ ఇస్తున్నారు. అసలే ఆఫీసర్, అందులోనూ రిజిస్టర్ పెళ్లి అందుకే అందరూ తప్పకుండా హాజరవ్వాలనుకున్నారు.

ఆదివారం స్టాఫ్ అంతా హోటల్‌కి వచ్చారు. రఘు సింపుల్ డ్రస్‌లో వున్నాడు. వధువు మాలతి కళగా వుంది. ఆమె కూడ సామాన్యమైన పట్టు చీరతో, చిరునవ్వుతో మంచి ఆమె అనిపించేలా వుంది. ఆలస్యంగా పెళ్లి చేసుకున్నా బాస్‌కి మంచి జోడే దొరికింది అనుకున్నారు అందరూ. రఘు అభినందనలు అందుకుంటున్నప్పుడు నవ్వుతూ భార్యని పరిచయం చేస్తున్నాడు. మళ్లీ ఒక్కడే వున్నప్పుడు ఏదో పోగొట్టుకున్న వాడిలాగ ఎక్కడో చూస్తున్నాడు. ఆ కళ్లల్లో సన్నటి తడిపొర. ఆయననే పరీక్షగా చూస్తున్న జయ ఇది గమనించింది.

"పెళ్లి రోజు ఎంతో సంతోషంగా వుండాల్సిన ఈయనకి బాధేవిటి" అని అడిగింది పక్కనే కూర్చున్న పంకజంని. పంకజం ఆఫీసులో అందరి కంటే సీనియర్.

"రఘుసార్ తల్లిపోయి ఆరు నెలలు కూడ కాలేదు. ఆమెని తలుచుకుని ఆయన బాధపడుతున్నట్లున్నారు" అన్నది పంకజం.

"అరె, అవునా, తల్లిలేని లోటు ఎవరు తీర్చగలరు? ఆమె ఉంటే ఈరోజు ఎంత సంతోషించేవాలో. తన కొడుకు పెళ్లి అని ఎంత హడావుడి చేసేవారో పాపం" అంది జయ జాలిపడుతూ.

అప్పుడే ఎవర్నో సాగనంపడానికి అటుగా వచ్చిన రఘు వీళ్ల మాటలు విన్నాడు. రఘు ఆలోచనలు అమ్మ వెంట గతంలోకి వెళ్లాయి.

"తన జీవితంలో ఎంతో ముఖ్యమైన సంఘటన అయిన పెళ్లి అమ్మ లేకుండా జరిగిపోయింది. అసలు అమ్మే బ్రతికుంటే తనకి పెళ్లి అయ్యేదా?......."

ఆఫీసు నుంచి రఘు ఇంటికి వచ్చేసరికి తల్లి వసుంధరగారు సోఫాలో కూర్చుని ఏవో ఫోటోలు చూస్తున్నారు.

"ఏవిటమ్మా, ఎవరి ఫోటోలు చూస్తున్నావు?" అంటూ అమ్మ వెనకాలే నుంచుని అమ్మ భుజాల మీద చేతులేసి అడిగాడు. రఘు, వాళ్ల అమ్మది అపురూపమైన అనుబంధం. చిన్నతనానే తండ్రిపోయిన రఘుని తల్లితండ్రీ తనే అయి పెంచింది ఆమె. రఘుకి తల్లే స్నేహితురాలు, శ్రేయోభిలాషి. స్కూలు, ఇల్లు తప్ప వేరే ప్రపంచం తెలియదు రఘుకి. ఆటలు, పాటలు, షికార్లు, సినిమాలు అన్నీ అమ్మతోనే. ఏ చిన్న సంగతీ అమ్మ దగ్గర దాచేవాడు కాదు. అదృష్టం కొద్దీ వున్న ఊరిలోనే చదువు, ఉద్యోగం కనక అమ్మకి, రఘుకి ఎడబాటే లేదు. ఎంతో ప్రేమతో, మళ్లీ మంచి క్రమశిక్షణతో పెంచిన అమ్మంటే రఘుకి చాల ఇష్టం, గౌరవం. ఎప్పుడూ అమ్మ మనసు నొప్పించకూడదు, ఆవిడ బ్రతికేదే నాకోసం, అది నేను మరువకూడదు"అన్నదే రఘు ధ్యేయం.

"అమ్మాయిల ఫోటోలురా. నీకు కాబోయే భార్యను ఎంపిక చేయడానికి చూస్తున్నాను" అంది.

కాబోయే భార్య అన్న మాట వింటూనే రఘు మనసులో ఒక చిన్న పులకింత కలిగింది. నువ్వు పెళ్లి కాని వాడివి వున్నావు కదా అని ఆడ పిల్లల తల్లిదండ్రులు ఫోటోలు, వివరాలు పంపించారు. నువ్వు కూడా చూడు. ఈ అమ్మాయి సి.ఎ.ట ఉద్యోగం బాగుంది కాని ఒళ్లుగా వుంది. నువ్వేమో బక్కపలచగా వున్నావు. ఈడుజోడు బాగుండదు. ఈ అమ్మాయి పేరు సుస్మితట పేరు. అమ్మాయి బాగానే వుంది కాని మరీ పొట్టి. అయిదు అడుగుల రెండంగుళాలయినా లేకపోతే నీ పక్కన మరీ గిడసగా కనిపిస్తుంది.

ఈ అమ్మాయి ఫోటోలో బాగానే వుంది. కాని ఒట్టి బి.ఎట. అదీగాక ఈ అమ్మాయి తండ్రి గుమాస్తాట. మనకి తగ్గ స్టేటస్ కొంచెం చూసుకోవద్దూ! ఏవిటోరా, ఒక్క సంబంధం కూడా నేను అనుకున్నట్టుగా లేదు. ఇంకా వస్తాయిలే. నీకేం తక్కువని. ఏదో ఒకటి చేసుకోవడానికి?" అంటూ ఫోటోలు కవర్లలో పెట్టేసారు.

రఘు ఇంక ఆ వివరాల జోలికి వెళ్లలేదు. తన కెలాంటి అమ్మాయి సరిపడుతుందో తల్లి కంటే ఇంకెవరికి తెలుస్తుంది? తల్లికే ఆ నిర్ణయం వదిలేసరి అనుకున్నాడు.

వసుంధరగారు అన్నట్లే ఇంకా ఫోటోలు, జాతకాలు వగైరా వచ్చాయి. అందులో ఒక అమ్మాయి వివరాలు ఆమెకి నచ్చాయి. అది వారం సాయంత్రం పెళ్లి చూపులు నిర్ణయించారు. మొదటిసారి జీవిత భాగస్వామిని ఎన్నుకోవడానికి వెడుతున్నాను అనుకుంటేనే రఘుకి 'నర్వస్'గా అనిపించింది. అదే మాట అమ్మతో అంటే " ఏం లేదు. నువ్వు అబ్బాయివి. బెట్టుగా వుండాలి" అంటూ కాలర్ సరిచేసి, లైట్‌గా సెంట్ స్ప్రే చేసి 'పద' అన్నది. కాఫీ, టిఫిన్లయిన తర్వాత అమ్మాయిని తీసుకువచ్చారు. పట్టుచీర, బుట్ట చేతుల జాకెట్, పెద్ద గొలుసుతో తయారై వచ్చింది అమ్మాయి. "మీ ఇద్దరూ మాట్లాడుకోండి" అని వారిద్దరికీ ఏకాంతం ఇచ్చారు.

"మీకు తిరగడం అంటే ఊర్లు, దేశాలు ఇష్టమేనా" అమ్మాయే ముందుగా అడిగింది.

"ఇష్టమేగాని పనిలో అంత తీరుబడి వుండదు" అన్నాడు.

"నాకు పెళ్లి అయిన తర్వాత రోమ్ వెళ్లాలని వుంది" అంది. ఏదో ఊటి, కొడైకెనాల్ అడగడం విన్నారు కాని ఏకంగా రోమే! ఈ అమ్మాయికి కొండంత ఆశ అనుకున్నాడు.

"మీరు మారేజి తర్వాత జాబ్ కంటిన్యూ చేస్తారా?" ఈసారి రఘు అడిగాడు.

"పిల్లలు పుట్టే వరకూ అంటే ఫరవాలేదు కాని తర్వాత చేయను బాబు. అయినా ఇద్దరం ఉద్యోగాలంటూ పోయి, అందులో మీరు లేటునా వస్తే ఇంక మనం కలిసి గడిపే టైము ఎక్కడుం

## లోకజ్ఞానం లేని నటులు

మాచిస్ లాంటి సినిమా తీసి అందర్నీ మెప్పించిన గుల్జార్ – హుతుత్– అనే సినిమా తీస్తున్నాడు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మనకున్న నటీనటులంతా డైరెక్టరు చెప్పినట్లు చేసే వాళ్లే గాని, బుర్రపెట్టి ఆలోచించి చేసే వాళ్లు కాదట. ఆ మాట కొస్తే షబానా అజ్మీ, జయాబచన్, రాణీ, షర్మిలా ఠాగూర్‌లని తప్పిస్తే న్యూస్ పేపర్ కూడా చదవని హీరోయిన్‌లేనట అంతా!





టుంది? ఇంతకీ మీదే కారు? మారుతినా? సియలోనా?" ఇట్లా నాన్ స్టాప్‌గా మాట్లాడుతూనే వుంది. ఇంటికి వచ్చిన తర్వాత రఘు ఈ మాటలన్నీ తు.చ తప్పకుండా తల్లికి చెప్పాడు.

"అయ్యో! పెళ్లి కాకుండానే ఇన్ని కండిషన్లు పెడుతోందంటే తర్వాత ఇంకెన్ని పెడుతుందో? నువ్వసలే మెతక, ఈ అమ్మాయి గడుగ్గాయిలా వుంది. ఇలాంటి పిల్లతో వేగటం కష్టం. ఇంకో సంబంధం వుంది. అది చూద్దాం" అన్నారు.

తర్వాత ఇంకో అమ్మాయిని చూడడానికి వెళ్లారు. ఆ అమ్మాయికి బ్యాంక్‌లో ఉద్యోగం పొడుగ్గా, తెల్లగా వున్న ఈ అమ్మాయి రఘుకి నచ్చింది. ఆ అమ్మాయి చెల్లెళ్లు రఘుని చూసి కళ్లతోనే ఆమోదం చెప్పకున్నారు. ఈసారి అందరి మధ్యలోనే కూర్చుని మాట్లాడుకున్నారు.

"మీకు కుక్కలు, పిల్లులు అంటే ఇష్టమేనా?" రఘు అడిగాడు.

అప్పుడే సరిగ్గా వసుంధరగారు "నీ హాబీస్ ఏవి టమ్మా?" అని అడిగారు.

ఆ అమ్మాయి రఘు తల్లివైపు చూడనైన చూడ కుండా " నాకు కుక్కలంటే పరమ అసహ్యం" అంది ముఖం మహావికారంగా పెట్టి. రఘు ఖంగుతిన్నాడు. అతనింట్లో కుటుంబ సభ్యుల్లా చూసుకునే రెండు కుక్కలున్నాయి.

వసుంధరగారు తన ప్రశ్న మళ్లీ రెట్టించగానే "కూచిపూడి డాన్స్ నేర్చుకున్నానండి" అంది ముక్త సరిగా. చెల్లెళ్లు ఫోటోలు తీసుక వచ్చి చూపించే సారు. ఇంటికి వచ్చేటప్పుడు దారిలో వసుంధరగారు

" పిల్లకి చాలా తల బిరుసుతనం ఉన్నట్లుంది. ఇప్పుడే నన్నసలు లక్ష్యం చేయడంలేదు. పెళ్లవగానే నాకు పెరటితోవ చూపించేట్లుంది. నాకున్నది ఒక్క కొడుకు, వాడిని వదిలి నేనెక్కడికిపోను? అయినా వెనకాల ఇద్దరు ఆడపిల్లలున్నారు. పెద్దల్లు డిగా ఆ బాధ్యతలు నీ మీద పడతాయి. నాకైతే ఇష్టంలేదు. నీకు నచ్చితే చెప్పు మాట్లాడతాను" అన్నారు. రఘు అవుననలేదు కాని ఎందుకో కొంచెం అసంతృప్తి అనిపించింది.

తర్వాత నాలుగైదు సంబంధాలు చూసారు. ఒకమ్మాయికి రంగు తక్కువ. ఒకమ్మాయికి తల్లి దండ్రులులేరు. అన్నదమ్ములు పెళ్లి చేసి వదిలించుకుంటారు. ఒక ముద్దు, ముచ్చట జరిపించరు వద్దు అన్నది రఘు తల్లి. ఇంకొకమ్మాయికి బెంగుళూరులో ఉద్యోగం, అమ్మాయి బాగుంది. అబ్బాయి అక్కడికి ట్రాన్సఫరై వస్తాడా అని అడిగారు. సొంత ఇల్లు, ఊరు వదులుకుని వీళ్ల ఇంటికి ఇల్లరికం వెళ్లాలా అని విసుక్కున్నారు. ఇంకొక అమ్మాయి డాక్టర్ "నాకు వంటరాదు. ఇంటరెస్టు లేదు " అని ముందే చెప్పేసింది. "బాగుంది ఈ మహారాణి వంటింట్లో అడుగుపెట్టనంటే నేను వంటమనిషి అవతారం ఎత్తాలా?" అన్నారు.

"ఇదేవిటిరా రఘు, నీకు తగ్గట్టుగా ఒక్క సంబంధం కూడ రావడంలేదు. నీకేం తక్కువని ఎవర్నో ఒకర్ని కట్టుకోవడానికి? నీ పెళ్లి చేసి నీ బాధ్యత ఆ అమ్మాయికి అప్పచెప్పి నేను కన్ను మూద్దామంటే ఒక్కళ్లూ సరిగ్గాలేరు" అని బాధపడ్డారు.

"నా పెళ్లి గురించి దిగులుపడి నీ ఒళ్లు పాడు చేసుకోకు. ఎప్పుడు జరగాలో అప్పుడే జరుగుతుంది" అన్నాడు రఘు.

అయినా తన కోసం ఒక అమ్మాయిని సృష్టించడం బహుశా ఆ దేవుడు మరచిపోయాడేమో అనుకున్నాడు.

అయితే రఘు ఒక విషయం గమనించాడు. సంబంధాలు వచ్చినప్పుడు తల్లికి బి.పి పెరిగిపోతూంది, చిరాకు కలుగుతోంది. సంబంధం వద్దు అనుకోగానే మామూలుగా అవుతోంది. "అమ్మ నా పెళ్లి గురించి ఎక్కువ ఆదుర్దా పడుతోంది అందుకనే బి.పి పెరుగుతోంది" అనుకున్నాడు రఘు.

శాస్త్రిగారు మళ్లీ నాలుగైదు సంబంధాలు తెచ్చి ఇచ్చారు. సాయంకాలం నుంచీ రఘు తల్లి నీరసంగా వుందని పడుకున్నారు. కొంచెం పాలు వెచ్చబెట్టి అమ్మకిద్దామని రఘు వంటింట్లో కప్పలు తీస్తుంటే పైనుంచి ఒక నోట్ బుక్ కిందపడింది. తల్లికి పాలు తాగించి, దుప్పటి కప్పి, బెడ్‌లైటు

## గ్రహణం పట్టిన ఐశ్వర్యా రాయ్

ప్రపంచ సుందరి పోటీల్లో జడ్జీలు అడిగిన ప్రశ్నలన్నింటికి ఏ మాత్రం తడుముకోకుండా అలవోకగా సమాధానాలు చెప్పి ప్రపంచ సుందరి కిరీటాన్ని వశం చేసుకొన్న ఐశ్వర్యారాయ్‌కి బాలీవుడ్ పోకడలు మాత్రం అంతుపట్టడం లేదట. 'గ్రహణ్' అనే సినిమా కోసం అడ్వాన్సు చేతిలో పెట్టి వాళ్ల మానాన వాళ్లు తనని పిలవకుండా షూటింగ్ చేసుకుపోతున్నారట. ఇంతకీ ఆ సినిమాలో తను ఉన్నట్లా? లేనట్టా? అని ఎదురు ప్రశ్నిస్తోంది.

## అపార్ట్‌మెంట్ కొన్న అంజలా జవేరి

వినోద్ ఖన్నా కొడుకు అక్షయ్ ఖన్నాతో హీరోయిన్‌గా హిమాలయ పుత్ర సినిమాలో పరిచయమైనా సరైన బేరాల్లేక తెలుగు వాళ్ల కళ్లల్లో పడి అంజలా జవేరి డబ్బు బానే సంపాదించింది. ఎలాగైనా హిందీలో పేరు తెచ్చుకోవాలని ఆ డబ్బుతో ముంబాయ్‌లో అపార్ట్‌మెంట్ కొని దుకాణం తెరిచింది. అంతే కాకుండా తనను కావాలనుకున్న వాళ్లు లండన్ నుంచి హైదరాబాద్ నుంచి కూడా వెతుక్కుంటూ వస్తున్నారని చెప్పింది.





## ట్రెండ్ మార్చిన మనీషా!

ప్రస్తుతానికి ఉన్న పోటీని తట్టుకుని నిలబడాలంటే నున్నటి భుజాలు, నునుపైన శరీరపు వొంపు సొంపులూ చూపించడంతో పాటు కొంచెం విభిన్నమైన పాత్రలూ పోషించాలని చెప్తోంది మత్తుకళ్ల మనీషా కొయిరాలా. ఎందుకంటే త్వరలో విడుదల కానున్న 'ఖవూఫ్' అనే చిత్రంలో నెగిటివ్ పాత్ర చేయడానికి ఒప్పకొని, ఆయా పాత్రల్లో షారూఖ్ ఖాన్‌లాగా తనకీ మంచి పేరు వచ్చిం తీరుతుందని తనని తాను సమర్థించుకుంటోంది మనీషా!

వేసి వంటింట్లోకి వచ్చాడు. "నువ్వు అన్నం తిను కన్నా" అన్నారు వసుంధర నీరసంగానే. కంచం తీసుకోబోతుంటే కిందపడిన నోట్ బుక్ కనిపించింది. తీసి పైన పెట్టబోతుంటే తల్లి దస్తూరీతో ఏదో రాసినది కనిపించేసరికి " అమ్మ డైరీ కూడా రాస్తుందా?" అనుకుంటూ ముయ్యబోతే ఆ పేజీలో తన పేరు కనిపించేసరికి చదవకుండా వుండలేకపోయాడు. అందులో ఇలా రాసి వుంది" భగవంతుడా, నాకేం చేయాలో తెలియడంలేదు. వచ్చిన సంబంధాలకి ఏదో ఒక వంక పెట్టి పంపించేస్తున్నారు. ఇలా ఎన్ని రోజులు చేయగలను? రఘుకి పెళ్లి చేస్తే వాడి జీవితంలో నా స్థానం వెనక సీటుకి వెళ్లిపోతుంది. పెళ్లయిన వాడి కెవరికైనా కన్న తల్లికన్నా కట్టుకున్నదే ఎక్కువ అవుతుంది. నన్ను వాడు నిర్లక్ష్యం చేస్తే నేను భరించలేను. నేను బ్రతుకున్నదే వాడికోసం. అలా అని వాడు వివాహ జీవితం అనుభవించకూడదు అని కూడా నేను కోరుకోవడంలేదు. నేనేం చేయాలి. ఈ సమస్య ఎలా తీరాలి? దేవుడా నాకు చావైనా ఇచ్చి ఈ సమస్య తీర్చకూడదా. ....." ఆవిడ కన్నీటికి గుర్తుగా కాయితం మీద అక్షరాలు అలుక్కున్నాయి. రఘు పుస్తకం మూసి పైనపెట్టి తల్లి దగ్గరకి వచ్చాడు. పక్కకి తిరిగి పడుకున్న ఆమె ముఖంలో ఆవేదన, అశాంతి తెలుస్తున్నాయి. తల్లి బాధేవిటో అర్థమయింది. తను తీసుకోవలసిన నిర్ణయమూ తెలిసింది. పెళ్లి చేసుకుని ముగ్గురి జీవితాలు నరకం చెయ్యడం కన్నా తను అసలు పెళ్లే చేసుకోకూడదు అనుకున్నాడు.

మర్నాడు తల్లి కొంచెం తేరుకుంది. రఘు ఆమెకి మెల్లిగా చెప్పాడు " నాకెందుకో పెళ్లి చేసుకోవాలనిపించడం లేదమ్మా. నాకు నువ్వు, నీకు నేను వున్నాం చాలు. ఇంక పెళ్లి ప్రసక్తి తీసుకురావద్దు. కొన్ని రోజులు నీకోసం చూసాను. ఇంకనేనెవరినీ చూడబోవడంలేదు" అని "అదేవిటిరా, నా తర్వాత నీ బాగోగులు ఎవరు చూస్తారు' ' అంటూ సాగదీసింది ఆవిడ. కాని అతను వినలేదు. జీవితాంతం బ్రహ్మచారిగానే వుండడానికి నిశ్చయించుకున్నాడు.

రోజులు సంవత్సరాలయ్యాయి. తల్లిని తనతో పాటు అన్ని చోట్లకీ తీసుకువెళ్లేవాడు రఘు. సింగపూర్, అమెరికా కూడా చూపించాడు. చాలా సంతోషపడింది ఆమె.

ఎవరైనా రఘు పెళ్లి మాట ఎత్తితే " ఏం చేయనండీ, పెళ్లి చేసుకోనని మొండికేసి కూర్చున్నాడు. ఈ ముదురు బెండకాయ ఎవ్వరు వంగుతుందో" అంటూ కళ్లనీళ్లు పెట్టుకునేది ఆవిడ. ఆరు సంవత్సరాల తర్వాత ముదురు బెండకాయని వంచకుండానే రఘు తల్లి మరణించింది. నిద్రలోనే అనాయాసమరణం. కొడుకుగా ఆమెకి ఏ లోటు రాకుండా చూసుకుని కర్తవ్యం తీర్చుకున్నానని తృప్తిపడ్డాడు రఘు.

తల్లిపోయిన తర్వాత స్నేహితులు వంటరితనం వద్దు జంటని తెచ్చుకోమని పోరారు. అమ్మ ఇలా పోగానే పెళ్లి చేసుకో వాలని ఎవ్వడూ అనుకోలేదు. కాని, చివరకి మరీ ఒంటరిగా అనిపించి మాలతిని చేసుకున్నాడు. " అమ్మ ఉండి వుంటే......అన్న భావన మాత్రం అతనిలోంచి పోలేదు.

"రఘూ, ముందు జీవితం గురించి సరైన అవగాహన లేక స్వార్థంగా ఆలోచించి కొడుకు, కోడలు మనవలతోటి జీవితం గడిపే అదృష్టానికి దూరమయ్యాను. నన్ను క్షమించరా, అమ్మ మనసు తెలిసిన వాడివి. ఈ అమ్మ దీవెనలు మీ ఇద్దరికీ వుంటాయి. పిల్లా పాపతో చల్లగా వుండండి" అని తల్లి చెప్పినట్లయింది రఘుకి. కళ్లు తడిసాయి. మాలతి వచ్చి భుజంమీద చెయ్యి వేసి అనునయించింది.

రఘు బాధపడడం, భార్య అనునయించడం చూసిన జయ, పంకజం " అమ్మలాగ వుండదు వేరెవ్వరు జగాన" అని అనుకుంటూ బయటకు నడిచారు.

## చుట్టూ తిప్పుకుంటున్న రాణీముఖర్జీ

సినిమాల్లో అవకాశాల కోసం అందరి చుట్టూ తిరిగినప్పుడు నిర్మాతలూ, దర్శకులూ, పేరున్న హీరోలూ తనని ఎలా వాడుకున్నారో ఇంకా గుర్తుందని చెప్తోంది గులామ్ సినిమాతో నుడి తిరిగిన రాణీ ముఖర్జీ. ఇప్పుడు వాళ్లే ఫోన్లు చేసి మరీ అవకాశాలిస్తామని చెప్తుంటే చూద్దాం అని చుట్టూ తిరిగేలా చేస్తోందీ కసి కళ్ల రాణీ.

